క్లుప్తంగా

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



కృష్ణకాంత్‌నాయక్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ బాలాజీనాయక్ తదితరులు

అడవిదేవులపల్లి: పుడమి సాహితీ వేదిక ఆధ్వర్యంలో టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న కొర్ర కృష్ణకాంత్‌నాయక్‌ను శనివారం ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి కుర్ర శ్రీను, మొల్కచర్ల ఎంపీటీసీ కుర్ర క్రాంతి, జిలకరకుంటతండా సర్పంచ్ పకీరానాయక్, నాయకులు కాశయ్య, స్వామి తదితరులున్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

అడవిదేవులపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం మండల కన్వీనర్ జటంగి సైదులు అన్నారు. శనివారం అడవిదేవులపల్లి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న ధరలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ప్రజలకు మాయమాటలను చెప్పి మోసం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు సర్వయ్య, హన్మంతు, జానయ్య, సైదులు, బాల సైదులు, నాగయ్య, సైదులు, అచ్చయ్య, సీతారాములు, లింగం తదితరులున్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా కాంతయ్య



కాంతయ్యకు నియామకపత్రం అందజేస్తున్న కుందూరు జానారెడ్డి

పెద్దవూర: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా పెద్దవూర మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన పొట్టేపాక కాంతయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నాగార్జునసాగర్‌లో నిర్వహించిన సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కాంతయ్య ఈ మేరకు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి చేతులమీదుగా కాంతయ్య నియామక పత్రం అందుకున్నారు.

ధరల పెరుగుదలను నియంత్రించాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

మాడుగులపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసరాల ధరల పెరుగుదలను నియంత్రించాలని సీపీఎం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బతుకులను భారంగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కట్టా వెంకట్‌రెడ్డి, తంగెళ్ల నాగమణి, రైతు సంఘం మండల కార్యదర్శి దేవిరెడ్డి మల్లారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ పరశురాములు, యాదయ్య, శీను, సైదిరెడ్డి, భిక్షం, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సాధనకు ఐక్య కార్యాచరణ అవసరం

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ జిల్లా సాధన కోసం ఐక్య కార్యాచరణ అవసరమని జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ రాజు, జ్వాల వెంకటేశ్వర్లు, సిద్ధునాయక్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు చేయాలనే కోరిక ప్రజల్లో బలంగా ఉందన్నారు. కొత్తగా డివిజన్‌లు, మండలాలను ప్రకటిస్తున్న ప్రభుత్వం అన్ని వసతులు ఉన్న మిర్యాలగూడను జిల్లాను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా సాధన ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. సమావేశంలో మాడుగుల శ్రీనివాస్, బంటు కవిత, వజ్జగిరి అంజయ్య, రాపోలు పరమేష్, మాలోతు దశరథనాయక్ తదితరులున్నారు.

పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు

- జ్వర బాధితులతో కిక్కిరిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

దేవరకొండ: ఇటీవల కురుసిన వర్షాలకు పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి విషజ్వరాలు పొంచి ఉన్నాయి. సీజనల్ జ్వరాలతో బాధపడుతున్న రోగులతో నిత్యం దేవరకొండలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పతులు కిక్కిరిస్తున్నాయి. సీజనల్ వ్యాధులు పొంచి ఉండడంతో తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు అంటున్నారు. గ్రామాలు, పట్టణాల్లో కొంతమేర పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో దోమల బెడద అధికమై విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతిరోజు 600కి పైగా అవుట్ పేషెంట్స్(ఓపీ) నమోదు అవుతుండగా.. అందులో సుమారు 50మందికి పైగా వైరల్ ఫీవర్ల బారిన పడుతున్న వారే వస్తున్నట్లు వైద్యులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ప్రాంతీయ ఆస్పత్రిలో పదుల సంఖ్యలో జ్వర పీడితులు వైద్యం పొందుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.



దేవరకొండ ప్రభుత్వాస్పత్రిలో ఓపీ కోసం వేచిచూస్తున్న రోగులు

జాగ్రత్తలు పాటించాలి..

రోజురోజుకు వైరల్ ఫీవర్లు ప్రబలుతున్న నేపథ్యంలో తగిన జ్రాత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు. దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగడంతో పాటు వేడి ఆహారాన్ని తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

డాక్టర్లను సంప్రదించాలి



వైరల్ ఫీవర్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి. చిన్న పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. – డాక్టర్ రాములునాయక్, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్, దేవరకొండ

లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పే అంతిమం



మిర్యాలగూడ టౌన్: మాట్లాడుతున్న జిల్లా ఐదవ అదనపు న్యాయమూర్తి కవిత

మిర్యాలగూడ టౌన్: జాతీయ లోక్ అదాలత్‌లో ఇచ్చిన తీర్పే అంతిమ తీర్పు అని ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి కె. కవిత, సీనియర్ సివిల్ జడ్జి డి. సుజయ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. స్వర్ణలత, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బీఎస్‌ఎస్ సుమబాల అన్నారు. శనివారం మిర్యాలగూడ కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కక్షిదారులకు లోక్‌అదాలత్ ఒక చక్కటి వేదిక అని, లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చన్నారు. మిర్యాలగూడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో కోర్టుకు వచ్చిన కక్షిదారులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ లోక్‌అదాలత్‌లో సుమారు 2724 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె. శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీనివాస్, జాతీయ లోక్ అదాలత్ సభ్యులు అప్పనబోయిన ఉమాదేవి, కంభంపాటి రామకృష్ణ, జయిని సుస్మిత, అనంతుల గంగాభవాని, మేక కుమార్‌రెడ్డి, కొంక వెంకన్న, ఎం. మల్లేష్, దూపాటి మట్టయ్య, ఏపీపీఓ కృష్ణప్రసన్న, జి. సుధాకర్, దీపరాణి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

125 కేసుల్లో రాజీ..

నిడమనూరు: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం నిడమనూరు జూనియర్ సివిల్ కోర్టులో 125 కేసులకు సంబంధించిన కక్షిదారులు రాజీ పడడంతో వాటిని పరిష్కరించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులు 425, జరిమానా విధించిన కేసులు 69, నూసెన్స్ కేసులు 2439 పరిష్కరించారు. జాతీయ లోక్‌అదాలత్‌ను క్షిదారులు వినియోగించుకుని కేసులను రాజీ చేసుకోవాలని జడ్జి టి. స్వప్న అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి ఉన్నం చిన వీరయ్య, న్యాయవాదులు నాగరాజు, మట్టయ్య, వెంకన్న, వినోద్, సతీష్, సీఐ, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

కాళోజీ నారాయణరావుకు ఘన నివాళి



కాళోజీ నారాయణరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీఎస్పీ వెంకటగిరి

మిర్యాలగూడ అర్బన్: తెలంగాణ వైతాళికుడు కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా శనివారం మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి పాల్గొని కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. తెలంగాణ యాసను ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి కాళోజీ నారాయణరావు అని అన్నారు. కాళోజీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ సుధాకర్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, యాదవ సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య, సుదర్శన్‌రెడ్డి, మధుకుమార్, సత్యం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థినుల ఆత్మహత్యపై సమగ్ర విచారణ చేపట్టాలి

మిర్యాలగూడ టౌన్: ఇటీవల నల్లగొండలో డిగ్రీ విద్యార్థినులు శివాని, మనీషా ఆత్మహత్య చేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని బీసీ బాలికల హాస్టల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కళాశాలలు, పాఠశాలల వద్ద ఉదయం, సాయంత్రం వేళ పోలీసులు పెట్రోలింగ్ చేయాలని అన్నారు. విద్యార్థినులు కళాశాలలు, పాఠశాలలకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని, ఆకతాయిల వేధింపులు తట్టుకోలేక, ఎవరికీ చెప్పుకోలేక మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు, జయమ్మ, కవిత, సునిత, సరిత, స్వాతి, రాణి, జ్యోతి, రాధిక తదితరులున్నారు.



మాట్లాడుతున్న జాజుల లింగంగౌడ్

తహసీల్దార్‌కు సన్మానం

మిర్యాలగూడ: మండలంలోని అవంతీపురం గ్రామంలో కొలువైన శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాంబాబు, రాధాకృష్ణమాచార్యులు, రామాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానవ హక్కుల సంఘం బలోపేతానికి కృషి చేయాలి

కొండమల్లేపల్లి: జాతీయ మానవ హక్కుల సంఘం బలోపేతానికి కృషిచేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గౌస్‌పాషా అన్నారు. శనివారం కొండమల్లేపల్లి మండలంలోని కొల్‌ముతలపహాడ్ గ్రామంలో నిర్వహించిన జాతీయ మానవ హక్కుల సంఘం విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలోని ఏడు మండలాల పరిధిలో జాతీయ మానవ హక్కుల సంఘంలో 40 మంది సభ్యత్వం కలిగి ఉన్నారని, వీరంతా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శిగా తడకమళ్ల భిక్షమయ్య, దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడిగా ముశిని అంజన్‌కు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పెద్దిశెట్టి సత్యనారాయణ, నాగిళ్ల జున్నిద్దయ్య, గంజి యాదమ్మ, ఎండీ ఆరిఫ్, నరేశ్, అల్తాఫ్, మొయినొద్దీన్, గార్లపాటి శ్రీను, ఆంజనేయులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాతీయ మానవ హక్కుల సంఘంజిల్లా అధ్యక్షుడు గౌస్‌పాషా

గొర్రెల పంపిణీలో రాజకీయ జోక్యం తగదు

మిర్యాలగూడ టౌన్: గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీలో రాజకీయ జోక్యం ఉండొద్దని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం డివిజన్ అధ్యక్షుడు ఉరిబండి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అర్హులైన వారికి కాకుండా అనర్హులకు గొర్రెలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. అధికార పార్టీకి చెందిన వారికే ఎక్కువగా ఇస్తున్నారని ఆరోపించారు. అర్హులను గుర్తించే సమయంలో యాదవ సంఘాల నాయకులతో చర్చించాలన్నారు. డీడీలు కట్టిన ప్రతిఒక్కరికి నగదు బదిలీ చేయాలన్నారు. సమావేశంలో యాదవ సంఘం నాయకులు సురేష్‌యాదవ్, సత్యనారాయణ, కోటేష్, వెంకన్న, లింగరాజు, నాగరాజు, కోటేష్ తదితరులున్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా సతీష్‌కుమార్

నల్లగొండ టౌన్ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా పట్టణానికి చెందిన మార్గం సతీష్‌కుమార్‌ను నియమిస్తూ ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శనివారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనకు వారు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరు నారాయణయాదవ్, కార్యదర్శి కర్నాటి యాదగిరి, విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు అల్లివేణుయాదవ్, కార్యదర్శి కల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శిగా అంజన్‌కుమార్



అంజన్‌కుమార్

కేతేపల్లి: ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేతేపల్లి మండలంలోని కొండకిందిగూడెం గ్రామానికి చెందిన అల్లి అంజన్‌కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ శనివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. తన నియమకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అంజన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

పరమేశ్వరీ అమ్మవారికి అభిషేకాలు



అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఈదూలగూడెంలో గల ముత్యాల పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో శనివారం ప్రధాన అర్చకులు గుణాకరశర్మ, రాజమౌళిశర్మ ఆధ్వర్యంలో చండీయాగం, అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బండి కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



హాలియా: బొడ్రాయి వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

హాలియా: మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి ముత్యాలమ్మకు, బొడ్రాయికి సమర్పించారు. ముత్యాలమ్మకు చీరలు సమర్పించారు. హాలియా పట్టణ పెద్దకాపు కుందూరు వెంకట్‌రెడ్డి, పెద్దగొల్ల నడ్డి రామచంద్రం బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వన మహోత్సవం సందర్భంగా ప్రజలు సుఖసంతోషాలతో, ఉండాలని ముత్యాలమ్మ తల్లిని వేడుకున్నారు.



గుర్రంపోడు: పోచంపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

త్రిపురారంలో..

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లి, బాబుసాయిపేట గ్రామాల్లో శనివారం బోనాల పండుగను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆయా గ్రామాల్లోని బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



పెద్దదేవులపల్లిలో బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

గుర్రంపోడులో..

గుర్రంపోడు: మండలంలోని పోచంపల్లిలో శనివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలతో గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. గ్రామ దేవతలకు పూజలు చేశారు.

కేసీఆర్ పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్‌ఎస్‌లోకి..

మిర్యాలగూడ: సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ మాజీ కౌన్సిలర్ జన్నపాల గురవయ్య కుమారుడు సందీప్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు వంద మంది కార్యకర్తలు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారం చేపట్టేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బొడ్డు నందకిశోర్, చిమట యాదగిరి, నాగరాజు, వెంకట్రామయ్య, జన్నపాల విజయ్, చిన లింగయ్య, కాశయ్య, శ్రీనివాస్, నాగమణి, లక్ష్మి, ప్రశాంతి, జ్యోతి, సుదర్శన్, స్వామి తదితరులు ఉన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

మాడుగులపల్లి: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మన ఊరు–మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా మాడుగులపల్లి మండలంలోని కన్నెకల్లు, నారాయణపురం, కేశవాపురం, ధర్మపురం గ్రామాల్లో ప్రత్యేక అభివృద్ధి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.1.05 కోట్లతో చేపట్టిన రైతు వేదిక, వైకుంఠధామాలు, సీసీ రోడ్లను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలో అపరిష్కృత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు దేశంలో మరెక్కడా అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యంకాని హామీలతో ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులతో కన్నెకల్లు రైతు వేదికలో సమీక్ష నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు నివేదించిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల రామచంద్రారెడ్డి, మాజీ చైర్మన్ పిచ్చిరెడ్డి, డైరెక్టర్లు ఎండీ ఖాసీం, దిలీప్, బీఆర్‌ఎస్ నాయకులు చింతరెడ్డి యాదగిరిరెడ్డి, కాటేపల్లి వెంకన్న, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, మసిముక్కు నరేందర్, సర్పంచ్ ఆవుల సరిత వెంకన్న, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాడుగులపల్లి: సీసీ రోడ్ల ప్రారంభానికి సూచికగా శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే భగత్

ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన..

డిండి: మండల పరిధిలోని నగారాదుబ్బతండాలో శ్రీఆంజనేయ స్వామి, సేవాలాల్ ఆలయ నిర్మాణ పనులకు శనివారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వ పెద్దపీట వేస్తుందన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజీనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ లక్ష్మా, ఎంపీటీసీ తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసారావు, విష్ణువర్ధన్‌రెడ్డి, దేవిసింగ్ తదితరులున్నారు.

డీఈఈ కార్యాలయం ప్రారంభం

పెద్దవూర: మండల కేంద్రంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాన్ని శనివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవినాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామలింగయ్య, నాయకులు బషీర్, మునిరెడ్డి, అబ్బాస్, మెండె సైదులు, శివాజీ, రవి, పెద్దులు, కిషన్, రమేష్, తహసీల్దార్ సరోజ, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్, రామకృష్ణ, డీఈ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత





పూజల్లో పాల్గొన్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ సీఎల్పీనేత జానారెడ్డి తదితరులు

పెద్దఅడిశర్లపల్లి: దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి అన్నారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జెడ్పీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, పెద్దఅడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సంలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, నాయకులు బిల్యానాయక్, వడ్త్య రమేష్‌నాయక్, రవినాయక్, పల్లె సత్యనారాయణగౌడ్, ధర్మారెడ్డి, వేణుధర్‌రెడ్డి, జాల నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పిల్లి సత్యశ్రీ,యాదగిరి, లింగయ్య, నగేష్, శ్రీను, వెంకటయ్య, కొండల్, చిన్నా తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలి

హాలియా: కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడాలని పార్టీ జిల్లా నాయకుడు యడవెల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో జరిగిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా విశ్వనాథుల సైదాచారి, ప్రధాన కార్యదర్శిగా దుబ్బాకుల సైదులు, ఉపాధ్యక్షుడిగా అనుముల సాయికుమార్, గౌరవ సలహాదారుడిగా నల్లబోతు పెదవెంకటయ్య, యూత్ అధ్యక్షుడిగా ఖమ్మంపాటి సైదులు, ప్రధాన కార్యదర్శిగా చాపల మహేష్, ఉపాధ్యక్షుడిగా నల్లబోతు యాదయ్య, సోషల్ మీడియా ప్రతినిధులుగా లింగాల యశ్వంత్, నాగేల్లి ఆంజనేయులును ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులతో నరేందర్‌రెడ్డి

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

దేవరకొండ: ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని కోరారు. సోమవారం నుంచి జరిగే అంగన్‌వాడీల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఐసీడీఎస్ కమిషనర్ సమ్మె చేయకుండా అడ్డుకునేందుకు అంగన్‌వాడీలపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు నల్ల వెంకటయ్య, వనం రాధిక, శాంతాబాయి, జయ, ప్రభావతి, మహిత తదితరులున్నారు.



దేవరకొండ: సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన అంగన్‌వాడీల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పాల్గొని అంగన్‌వాడీల సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమ్మెలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శి నల్ల వెంకటయ్య, కోట్ల శోభ, విజయ, పద్మ, జ్యోతి, అంజలి, విజయలక్ష్మి, రజిత, జయంతి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

అడవిదేవులపల్లి: శ్రావణమాసం చివరి వారం కావడంతో శనివారం అడవిదేవులపల్లి మండలంలోని బాల్నేపల్లిలో, చిట్యాల గ్రామంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. చిట్యాలలో ప్రభలను ఊరేగించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవానాయక్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనునాయక్, సర్పంచ్ బిమ్లానాయక్, ఎంపీటీసీ బాలునాయక్ తదితరులున్నారు.



బాల్నేపల్లిలో ప్రసాదం తీసుకుంటున్న భక్తులు